Registered No. HSE / 49 [ Price : Rs. 1-50 Piase]

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

THE ANDHRA PRADESH GAZETTE

PART IV-A EXTRAORDINARY
PUBLISHED BY AUTHORITY

No. 7] HYDERABAD, THURSDAY, SEPTEMBER 5, 2014

# ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introuduced in the Andhra Pradesh Legislative Assembly on 5th September, 2014.

## L.A. BILL NO. 7 OF 2014.

## A A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH PAYMENT OF SALARIES AND PENSION AND REMOVAL OF DISQUALIFICATIONS ACT, 1953.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-fifth Year of the Republic of India as follows:-

1. (1) This Act may be called the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Act, 2014. Short title and commencement

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

Amendment of section 3, Act 2 of 1954

2. In the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953, (herein after referred to as the principal Act), in section 3, for sub-section (2), the following shall be substituted, namely:-

" (2). The Chief Minister, the Deputy Chief Minister, if any and other Ministers and the Deputy Ministers shall each be entitled without payment of rent to the use of a furnished residence provided by the State Government throughout his term of office and for a period of fifteen days immediately thereafter:

Provided that the rent payable on the hired accommodation provided by the State Government shall not exceed" rupees seventy five thousand only per mensum:

Provided further that where any such Minister, or Deputy Minister does not use the residence provided by the State Government under this sub-section but desires to reside in any building of his choice, including his own building, he shall be paid a house rent allowance of rupees seventy five thousand only per mensum:

Provided also that where any such Minister or Deputy Minister resides in any hired accommodation provided by the State Government or in any building of his choice not provided by the State Government or in his own building, he shall be paid a camp office allowance of rupees five thousand only per mensum." .

Amendment of Section 3-A

3. In the principal Act, in section 3-A, in sub-section (1), for clause (b), the following shall be substituted, namely:-

"(b). The Chief Whip and the Whip in the Assembly and the Chief Whip and the Whip in the Council shall each be entitled, without payment of rent, to the use of a furnished residence provided by the State Government, throughout the term of their respective offices and for a period of fifteen days immediately thereafter:

Provided that the rent payable on the hired accommodation provided by the State Government shall not exceed rupees seventy five thousand only per mensum:

Provided further that where the Chief Whip or the Whip in the Assembly and the Chief Whip or the Whip in the Council does not use the residence provided by the State Government under this clause, but desires to reside in any building of his choice, including his own building, he shall be paid a house rent allowance of rupees seventy five thousand only per mensum:

Provided also that where such Chief Whip or the Whip in the Assembly and the Chief Whip or the Whip in the Council resides in any hired accommodation provided by the State Government or in any building of his choice not provided by the State Government or in his own building, he shall be paid a camp office allowance of rupees five thousand only per mensum.".

4. In the principal Act, in section 4, for sub-section (2), the following shall be substituted, namely:- Amendment of of Section 4

"(2). The Speaker and the Deputy Speaker, the Chairman and the Deputy Chairman shall each be entitled without payment of rent to the use of a furnished residence provided by the State Government, throughout the term of his office and for a period of fifteen days immediately thereafter:

Provided that the rent payable on the hired accommodation provided by the State Government shall not exceed rupees seventy five thousand only per mensum:

Provided further that where the Speaker or the Deputy Speaker or the Chairman or the Deputy Chairman does not use the residence provided by the State Government under this sub-section, but desires to reside in any building of his choice, including his own building, he shall be paid a house rent allowance of rupees seventy five thousand only per mensum:

Provided also that where such Speaker or the Deputy Speaker or the Chairman or the Deputy Chairman in any hired accommodation provided by the State Government or in any building of his choice not provided by the State Government or in his own building, he shall be paid a camp office allowance of rupees five thousand only per mensum.".

## STATEMENT OF OBJECTS AND REASONS

According to the first proviso to sub-section (2) of section 3 of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953, the maximum rent payable on the hired accommodation and provided by the State Government to the Chief Minister, the Deputy Chief Minister, if any, and other each of the Ministers including Deputy Minister is rupees fifty thousand per mensum. If any of them reside in any building of their choice, without using the residence provided by the State Government under the second proviso thereunder, a house rent allowance, subject to a maximum of rupees fifty thousand only per mensum is payable.

Similarly, the dignitaries holding their offices under sections 3A and 4 of the said Act are also being paid the House Rent Allowance at the rate of rupees fifty thousand only per mensum.

Keeping in view the general increase in the house rent and house rent compensation, Government have decided to enhance the maximum ceiling limit on the rent payable on hired accommodation provided to the holders of the said offices from rupees fifty thousand to rupees seventy five thousand only per mensum.

As per the second proviso to sub-section(2) of section 3, a Minister or Deputy Minister, who does not use the residence provided by the State Government but desires to reside in any building of his choice, other than his own building, he shall be paid a house rent allowance of an amount equal to one and a half of times the reasonable rent or the fair rent, calculated in respect of such building in the manner provided under the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control Act, 1960 subject to a maximum of rupees thirty thousand per mensum.

Now it has been decided to enable the Minister or Deputy Minister who desires to reside in his own building besides in any building of his choice and also to dispense with the requirements of the fair rent to be calculated in respect of such building in the manner prescribed under the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control Act, 1960 and to fix rupees seventy five thousand only to each of them per mensum, as in case of Chief Minister, Deputy Chief Minister.

Similar provisions in respect of the Chief Whip or Whip in the Assembly and Chief Whip or Whip in the Council under section 3-A of the Act and in respect of the Speaker or the Deputy Speaker or the Chairman or the Deputy Chairman under section 4 of the Act are also proposed to be amended similarly.

This Bill seeks to give effect to the above decisions.

**NARA CHANDRA BABU NAIDU**
**CHIEF MINISTER**

# FINANCIAL MEMORANDUM

Consequent on the proposed amendment to Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications Act, 1953, in regard to enhancement of House Rent Allowance from Rs.50,000/- to Rs.75,000/- to the Ministers and other dignitaries equivalent to the status of Ministers, who do not stay in Government accommodation, the total yearly tentative expenditure towards House Rent Allowance is Rs. 1,05,00,000/- (Rupees One Crore Five Lakhs only)

**NARA CHANDRA BABU NAIDU**
**CHIEF MINISTER**

## STATEMENT SHOWING THE FINANCIAL IMPLICATION REGARDING ENHANCEMENT OF H.R.A FROM RS.50. 000/- TO RS.75, 000/- TO THE MINISTERS AND OTHER DIGNATARIES EQUAL TO THE STATUS OF MINISTERS. WHO DO NOT STAY IN GOVERNMENT ACCOMMODATION.

| Sl.No. | Posts | Number of Posts | Out go per month (Rupees) | Out go per Year (Rupees) |
|---|---|---|---|---|
| 1. | Minister | 22x25, 000/- | 5,50,000/- | 66, 00, 000/- |
| 2. | Chairman, APLC | 1x25, 000/- | 25, 000/- | 3, 00, 000/- |
| 3. | Deputy Chairman, APLC | 1 x 25, 000/- | 25, 000/- | 3, 00, 000/- |
| 4. | Leader of Opposition, | 2 x 25, 000/- | 50, 000/- | 6, 00, 000/- |
| 5. | Speaker, APLA | 1 x 25, 000/- | 25, 000/- | 3,00,000/- |
| 6. | Deputy Speaker, APLA | 1 x 25, 000/- | 25, 000/- | 3, 00, 000/- |
| 7. | Chief Whip, APLA | 1 x 25, 000/- | 25, 000/- | 3, 00, 000/- |
| 8. | Government Whips, APLA. | 4x 25 000/- | 1,00, 000/- | 12, 00, 000/- |
| 9. | Chief Whip, APLC, | 1 x 25, 000/- | 25, 000/- | 3, 00, 000/- |
| 10. | Government Whip, APLC. | 1x25, 000/- | 25, 000/- | 3, 00, 000/- |
| | TOTAL | 35 | 8, 75, 000/- | 1,05, 00, 000/- |

# MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of matters specified therein and generally to carryout the purposes of the Act.

All such notifications issued, which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation is thus of normal type and mainly intended to cover matters of procedure.

**NARA CHANDRA BABU NAIDU**
**CHIEF MINISTER**

# MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY.

The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2014, after it is passed by both Houses of the State Legislature may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**NARA CHANDRA BABU NAIDU**
**CHIEF MINISTER**

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు
# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2014 సెప్టెంబర్ 5వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2014 లోని 7వ శాసనసభ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు చట్టము, 1953ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు అరవై ఐదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (సవరణ) చట్టము, 2014 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, ప్రారంభము

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు చట్టము, 1953 యొక్క 3వ పరిచ్ఛేదములోని, ఉప-పరిచ్ఛేదము (2)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా:- 3వ పరిచ్ఛేదమునకు సవరణ, 1954లోని 2వ చట్టము.

" (2) ముఖ్యమంత్రి, ఉప-ముఖ్యమంత్రి ఎవరేని ఉన్న యెడల మరియు ఇతర మంత్రులు, ఉప-మంత్రులు ప్రతియొకరు రాష్ట్ర ప్రభుత్వముచే సామానులమర్చి సమకూర్చబడిన నివాసమును తన యొక్క పదవీకాల మంతట మరియు అవ్యవహిత తరువాత పదిహేను రోజుల కాలావధికి అద్దె చెల్లించకుండా ఉపయోగించుకొనుటకు అర్హత కలిగియుండును.

అయితే , రాష్ట్ర ప్రభుత్వముచే సమకూర్చబడిన కిరాయి వసతిపై చెల్లించదగు అద్దె నెలకు డెబ్బై ఐదు వేల రూపాయలకు మించరాదు :

అంతేకాక ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద ఎవరేని అట్టి మంత్రి లేదా ఉప-మంత్రి రాష్ట్ర ప్రభుత్వముచే సమకూర్చబడిన నివాసమును ఉపయోగించకొనకుండా, అయితే, తన యొక్క అభీష్టం మేరకు తన యొక్క సొంత భవనంతోసహా ఏదేని భవనములో నివసించదలచినపుడు, అతనికి నెలకు డెబ్బైఐదు వేల రూపాయల ఇంటి అద్దె భత్యమును చెల్లించడం జరుగుతుంది:

అంతేకాక ఇంకనూ, ఎవరేని అట్టి మంత్రి లేదా ఉపమంత్రి రాష్ట్ర ప్రభుత్వముచే సమకూర్చబడిన ఏదేని కిరాయి నివాసములో లేదా తన యొక్క అభీష్టం మేరకు రాష్ట్ర ప్రభుత్వముచే సమకూర్చబడని ఏదేని భవనములో లేదా తన యొక్క సొంత భవనములో నివసిస్తున్న యెడల, అతనికి నెలకు ఐదు వేల రూపాయల క్యాంపు ఆఫీసు భత్యమును చెల్లించడం జరుగుతుంది.".

3-ఏ పరిచ్ఛేదమునకు సవరణ

3. ప్రధాన చట్టములోని, 3-ఏ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (బి)కి బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా:-

(బి) శాసన సభలోని ఛీప్ విప్, విప్ మరియు పరిషత్తులోని ఛీఫ్ విప్, విప్

ప్రతియొకరు రాష్ట్ర ప్రభుత్వముచే సామానులమర్చి సమకూర్చబడిన నివాసమును వారి యొక్క ఆయాపదవుల కాలావధి అంతటా మరియు అవ్యవహిత తరువాత పదిహేను రోజుల కాలావధికి అద్దె చెల్లించకుండా ఉపయోగించుకొనుటకు అర్హత కలిగి ఉండును.

అయితే, రాష్ట్ర ప్రభుత్వముచే సమకూర్చబడిన కిరాయి వసతిపై చెల్లించదగు అద్దె నెలకు డెబ్బైఐదు వేల రూపాయలకు మించరాదు.

అంతేకాక, ఈ ఖండము క్రింద శాసనసభలోని ఛీఫ్ విప్ లేదా విప్ మరియు పరిషత్తులోని ఛీఫ్ విప్ లేదా విప్ రాష్ట్ర ప్రభుత్వముచే సమకూర్చబడిన నివాసమును ఉపయోగించుకొనకుండా, అయితే, తన యొక్క అభీష్టం మేరకు తన యొక్క సొంత భవనంతోసహా ఏదేని భవనములో నివసించదలచినపుడు, అతనికి నెలకు డెబ్బైఐదు వేల రూపాయల ఇంటి అద్దె భత్యమును చెల్లించడం జరుగుతుంది.

అంతేకాక ఇంకనూ, శాసనసభలోని అట్టి ఛీఫ్ విప్ లేదా విప్ మరియు పరిషత్తులోని ఛీఫ్ విప్ లేదా విప్ రాష్ట్ర ప్రభుత్వముచే సమకూర్చబడిన ఏదేని కిరాయి నివాసములో లేదా తన యొక్క అభీష్టం మేరకు రాష్ట్ర ప్రభుత్వముచే సమకూర్చబడని ఏదేని భవనములో లేదా తన యొక్క సొంత భవనములో నివసిస్తున్న యెడల, అతనికి నెలకు ఐదు వేల రూపాయల క్యాంపు ఆఫీసు భత్యమును చెల్లించడం జరుగుతుంది.".

4. ప్రధాన చట్టములోని 4వ పరిచ్ఛేదపు, ఉప- పరిచ్ఛేదపు (2)కు బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా:- 4వ పరిచ్ఛేదమునకు సవరణ

"(2) స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ఛైర్మను మరియు డిప్యూటీ ఛైర్మను ప్రతి యొకరు రాష్ట్ర ప్రభుత్వముచే సామానులమర్చి సమకూర్చబడిన నివాసమును తన యొక్క పదవి కాలమంతట మరియు అవ్యవహిత తరువాత పదిహేను రోజుల కాలావధికి అద్దె చెల్లించకుండా ఉపయోగించుకొనుటకు అర్హత కలిగియుండును.

అయితే, రాష్ట్ర ప్రభుత్వముచే సమకూర్చబడిన కిరాయి వసతిపై చెల్లించదగు అద్దె నెలకు డెబ్బైఐదు వేల రూపాయలకు మించరాదు:

అంతేకాక, ఈ ఉప-పరిచ్ఛేదము క్రింద స్పీకర్ లేదా డిప్యూటీ స్పీకర్ లేదా ఛైర్మను లేదా డిప్యూటీ ఛైర్మను రాష్ట్ర ప్రభుత్వముచే సమకూర్చబడిన నివాసమును ఉపయోగించుకొనకుండా, అయితే, తన యొక్క అభీష్టం మేరకు తన యొక్క సొంత భవనంతోసహా ఏదేని భవనములో నివసించదలచినపుడు, అతనికి నెలకు డెబ్బైఐదు వేల రూపాయల ఇంటి అద్దె భత్యమును చెల్లించడం జరుగుతుంది.

అంతేకాక ఇంకనూ, అట్టి స్పీకర్ లేదా డిప్యూటీ స్పీకర్ లేదా ఛైర్మను లేదా డిప్యూటీ ఛైర్మను రాష్ట్ర ప్రభుత్వముచే సమకూర్చబడిన ఏదేని కిరాయి నివాసములో లేదా తన యొక్క అభీష్టం మేరకు రాష్ట్ర ప్రభుత్వముచే సమకూర్చబడని ఏదేని భవనములో లేదా తన యొక్క సొంత భవనములో నివసిస్తున్న యెడల, అతనికి నెలకు ఐదు వేల రూపాయల క్యాంపు ఆఫీసు భత్యమును చెల్లించడం జరుగుతుంది.".

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు చట్టము, 1953 యొక్క 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)కు గల మొదటి వినాయింపుననుసరించి, ముఖ్యమంత్రి, ఉప-ముఖ్యమంత్రి ఎవరేని ఉన్న యెడల మరియు ఉపమంత్రితో సహా ఇతర ప్రతియొక మంత్రికి రాష్ట్ర ప్రభుత్వము సమకూర్చే కిరాయి వసతికి చెల్లించదగు గరిష్ట అద్దె నెలకు యాభై వేల రూపాయలు. అందుగల రెండవ వినాయింపు క్రింద రాష్ట్ర ప్రభుత్వముచే సమకూర్చబడిన నివాసమును ఉపయోగించుకొనకుండా, వారిలో ఎవరైన తమ అభీష్టం మేరకు ఏదేని భవనములో నివసిస్తున్నట్లయితే, నెలకు యాభై వేల రూపాయల గరిష్ఠ మొత్తమునకు లోబడి ఇంటి అద్దె భత్యం చెల్లించడం జరుగుతుంది.

అదే విధంగా, సదరు చట్టపు 3-ఏ, మరియు 4 పరిచ్ఛేదముల క్రింద, పదవులలో ఉన్న ఉన్నత హోదాగల వ్యక్తులకు కూడా నెలకు యాభై వేల రూపాయల ఇంటి అద్దె భత్యమును చెల్లించడం జరుగుతున్నది.

ఇంటి అద్దె మరియు అద్దె పరిహారములో సాధారణంగా జరుగుతున్న పెరుగుదలను దృష్టియందు ఉంచుకొని, సదరు పదవులలో ఉన్న వారికి సమకూర్చే కిరాయి వసతికి చెల్లించే అద్దె గరిష్ట పరిమితిని నెలకు యాభై వేల రూపాయల నుండి డెబ్బైఐదు వేల రూపాయలకు పెంచుటకు ప్రభుత్వము నిర్ణయించింది.

3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2)కు గల రెండవ వినాయింపుననుసరించి, ఒక మంత్రి లేదా ఉపముఖ్యమంత్రి ప్రభుత్వం సమకూర్చిన వసతిని ఉపయోగించకుండా, తన అభీష్టం మేరకు తన సొంత భవనము కానట్టి ఏదేని భవనములో నివసించాలని తలచినపుడు, అట్టి భవనము విషయంలో ఆంధ్రప్రదేశ్ భవనముల (లీజు, అద్దె మరియు తొలగింపు) నియంత్రణ చట్టము, 1960 క్రింద నిబంధించబడిన రీతిలో, సహేతుకమైన అద్దెకు లేదా న్యాయమైన అద్దెకు ఒకటిన్నర రెట్లు అద్దెను లెక్కకట్టి నెలకు గరిష్టంగా ముప్పైవేల రూపాయల ఇంటి అద్దెను అతనికి చెల్లించడం జరుగుతుంది.

ఒక మంత్రి లేదా ఉపమంత్రి తమ అభీష్టం మేరకు ఏదేని భవనంతోపాటుగా తన యొక్క సొంత భవనంలో నివసించుటకు వీలుకల్పిస్తూ మరియు ఆంధ్రప్రదేశ్ భవనముల (లీజు, అద్దె మరియు తొలగింపు) నియంత్రణ చట్టము, 1960 క్రింద విహితపరచబడునట్టి రీతిలో అట్టి భవనం విషయంలో లెక్కకట్టబడు న్యాయమైన అద్దె యొక్క అవసరములను కూడా విడిచిపెట్టుటకు మరియు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి విషయములో వలెనే వారిలో ప్రతియొకరికి నెలకు డెబ్బైఐదు వేల రూపాయలుగా మాత్రమే నిర్థారణ చేయుటకు ఇపుడు నిర్ణయించడమైనది.

శాసనసభలోని ఛీఫ్ విప్ లేదా విప్ విషయంలోను మరియు చట్టము యొక్క 3-ఏ పరిచ్ఛేదము క్రింద పరిషత్తులోని ఛీఫ్ విప్ లేదా విప్‌నకు మరియు చట్టపు 4వ పరిచ్ఛేదము క్రింద సభాపతి లేదా ఉపసభాపతి లేదా ఛైర్మను లేదా డిప్యూటీ ఛైర్మనుకు సంబంధించిన అదేమాదిరి నిబంధనలను అదే విధంగా సవరించాలని ప్రతిపాదించడమైనది.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశించబడింది.

**నారా చంద్రబాబునాయుడు,**

ముఖ్యమంత్రి

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2), దానిలో నిర్దిష్టపరిచిన విషయములకు సంబంధించి అధిసూచనను జారీచేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చడానికి ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది.

ఆ విధముగా జారీ చేయబడిన అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి యొక్క ఉభయసదనముల సమక్షమున ఉంచవలెను. మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణానికి సంబంధించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినది.

నారా చంద్రబాబునాయుడు,
ముఖ్యమంత్రి

## ఆర్థిక వివరణ

ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు చట్టము, 1953లో ప్రతిపాదిత సవరణ పర్యవసానంగా, ప్రభుత్వ వసతి గృహాలలో ఉండని మంత్రులు మరియు మంత్రులతో సమాన హెూదా కలిగిన ఇతర ఉన్నత హోదాగల వ్యక్తుల ఇంటి అద్దె భత్యం రూ. 50,000/– ల నుండి రూ. 75,000/–ల వరకు పెంపుదల విషయమునకు సంబంధించి సంవత్సరం మొత్తానికి ఇంటి అద్దె భత్యం కోసం తాత్కాలిక వ్యయం రూ. 1,05,00,000/- (రూపాయలు ఒక కోటి ఐదు లక్షలు మాత్రమే).

నారా చంద్రబాబునాయుడు,
ముఖ్యమంత్రి

## ప్రభుత్వ వసతి గృహాలలో ఉండని మంత్రులు మరియు మంత్రులతో సమాన హోదా కలిగిన ఇతర ఉన్నత హోదాగల వ్యక్తుల ఇంటి అద్దె భత్యం రూ. 50,000/- ల నుండి రూ. 75,000/-ల వరకు పెంపుదల విషయములో ఆర్థిక వ్యయాలను తెలియజేసే వివరణ.

| వరుస సంఖ్య | పదవులు | పదవుల సంఖ్య | ప్రతి నెలకి అయ్యే వ్యయం (రూపాయలలో) | ప్రతిసంవత్సరానికి అయ్యే వ్యయం (రూపాయలలో) |
|---|---|---|---|---|
| 1. | మంత్రులు | 22x25, 000/- | 5,50,000/- | 66, 00, 000/- |
| 2. | ఛైర్మన్, ఏ.పి.ఎల్.సి. | 1x25, 000/- | 25, 000/- | 3, 00, 000/- |
| 3. | డిప్యూటీ ఛైర్మన్ ఏ.పి.ఎల్.సి. | 1 x 25, 000/- | 25, 000/- | 3, 00, 000/- |
| 4. | ప్రతిపక్ష నాయకుడు | 2 x 25, 000/- | 50, 000/- | 6, 00, 000/- |
| 5. | స్పీకర్ ఏ.పి.ఎల్.ఏ. | 1 x 25, 000/- | 25, 000/- | 3,00,000/- |
| 6. | డిప్యూటీ స్పీకర్ ఏ.పి.ఎల్.ఏ. | 1 x 25, 000/- | 25, 000/- | 3, 00, 000/- |
| 7. | ఛీఫ్ విప్, ఏ.పి.ఎల్.ఏ. | 1 x 25, 000/- | 25, 000/- | 3, 00, 000/- |
| 8. | ప్రభుత్వ విప్పులు ఏ.పి.ఎల్.ఏ | 4x 25, 000/- | 1,00, 000/- | 12, 00, 000/- |
| 9. | ఛీఫ్ విప్. ఏ.పి.ఎల్.సి. | 1 x 25, 000/- | 25, 000/- | 3, 00, 000/- |
| 10. | ప్రభుత్వ విప్, ఏ.పి.ఎల్.సి. | 1x25, 000/- | 25, 000/- | 3, 00, 000/- |
| | మొత్తము | 35 | 8, 75, 000/- | 1,05, 00, 000/- |

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ

ఆంధ్రప్రదేశ్ జీతములు, పింఛను చెల్లింపు మరియు నిరర్హతల తొలగింపు (సవరణ) బిల్లు, 2014ను రాష్ట్ర శాసనమండలి యొక్క ఉభయసదనములు ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తం గవర్నరుకు సమర్పించవలెను.

**నారా చంద్రబాబునాయుడు,**
ముఖ్యమంత్రి

**కె.సత్యనారాయణ రావు**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి ( ఇన్‌చార్జి )

PRINTED AND PUBLISHED BY THE COMMISSIONER OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH, HYDERABAD.